


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 08 జూన్ 2025 పేజీలు 05


ఆదిలాబాద్ జిల్లాలో

## భక్తిశ్రద్ధలతో బక్రీద్

**- శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాప్రతినిధులు- బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముందుగా స్థానిక జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానం వద్ద వివిధ గ్రామాలతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.త్యాగానికి ప్రత్యేక గాంధీచే బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక నమాజు చేసిన ముస్లిం సోదరులకు ప్రజాప్రతినిధులతో పాటు పలువురు అధికారులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది ఇలా ఉంటే ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ బందోబస్తు స్వయంగా పరిశీలించారు. ముస్లిం సోదరులకు మాజీ మంత్రి జోగు రామన్న తో పాటు ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ కంది శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి,టిడిపి,సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి తదితరులు తరలివచ్చి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.హిందూ ముస్లింలందరు నదుల సంగమం వలే కలసి మెలసి ఉండాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా త్యాగనిరతికి ఈ పండగ నిదర్శనమన్నారు.పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ముస్లీంలందరు పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటారని ,అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఇందులో డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్, రషీద్, దర్శనాల లక్ష్మణ్,సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి,ముజాహిదీన్,సుధాకర్ గౌడ్,ఎల్టి భోజారెడ్డి,ఎంఏ షకీల్,దాసరి ఆశన్న,అఫ్రోజ్,ఖయ్యూమ్,అతిక్,అఖిల్ రెడ్డి,ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఆదివాసులకు అడవికి తల్లి బిడ్డల సంబంధం

**- ఆదివాసులను అడవి నుండి ఎవరు దూరం చేయలేరు**

**- సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు గుణవంత్ రావు**

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబర్49తో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా ప్రధాన



కార్యదర్శి మరియు సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు మాడావి గుణవంత్ రావు అన్నారు. టైగర్ జోన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా సోమవారం రోజున పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీవో నంబర్ 49 వల్ల అనాది కాలం నుండి అడవులను నమ్ముకొని బ్రతికే ఆదివాసులను పక్కన ఉన్న మహారాష్ట్ర నుండి ఏనుగులు, పుల్లల ద్వారా ఆదివాసులను భయబ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వన్య మృగాల సంరక్షణ కోసం అంటూ ఆదివాసులను అడవికి దూరం చెయ్యాలనే కుట్రలు చేస్తుందని పేర్కొన్నారు. పులులకు, ఏనుగులకు రక్షణ ఇచ్చేఅటవీ అధికారులు మనుషులకు రక్షణ ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు.కేంద్రం తెచ్చిన ఈ జీవో 49 పూర్తిగా ఆదివాసులను అడవుల నుండి తొలగించే కుట్ర అని దానిని అమలు కానీయబోమని హుద్ఘటించారు.ఆదివాసులను వ్యవసాయ భూములనుసాగు చేయకుండా, టైగర్ జోన్ల, కంజర్వేషన్, రిజర్వుడు అటవీ ప్రాంతాల పేరుతో సిర్పూర్, కాగాజ్ నగర్ ఆసిఫాబాద్ నియోజకవర్గంలో దాదాపు 250 పైగా గ్రామాల్లోని ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టేందుకు కుట్రలు జరుగుతుందని వాటికి వ్యతిరేకమని పేర్కొన్నారు. అడవి పుల్లుల పై ఏనుగుల పై ఉన్న ప్రేమ ఆదివాసుల పై ఎందుకు లేదు అంటూ ప్రశ్నించారు.అడవి తల్లి నుండి ఆదివాసులను దూరం చేస్తే ఒక తల్లి దగ్గర నుండి తన కన్నా బిడ్డను దూరం చేసినట్టే అని తెలిపారు. ఈ భారతదేశము లోనే చుడండి ఎక్కడ అడవి ఉందొ అక్కడే ఆదివాసులు నివాసంగా ఉంటునారు అడవి పకృతికి ఆదివాసీల జీవనంకీ తల్లి కొడుకుల అనుబంధం ఉంది అంటూ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఈ పనికి రాని జీవో నెంబర్ 49 ని తెచ్చు కొని ఆదివాసుల గ్రామాలను చిన్న భిన్నం చేసి అడవి నుండి ఆదివాసులను వెళ్ళ గొట్టే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని హెచ్చరించారు. లేదంటే ఆదివాసులు అందరు ముక్కమూడీగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయాల్సి వస్తుంది తెలిపారు.

---

## రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ (జైనథ్ )జూన్ 7,సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాల సమయంలో రైతులు తమ చేనులకు వెళ్లడానికి సరైన రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం స్పందించి పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇందులో భాగంగా



శనివారం జైనథ్ గ్రామం నుండి చేనులకు పోవడానికి 28 లక్షల నిధులతో సుమారు 5 కిలోమీటర్ల రహదారి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.విడతలవారీగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు వర్షాకాలం సైతం చేనులకు వెళ్లే విధంగా రోడ్డు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఇప్పటికే ఒక ప్రణాళిక రూపొందించామని అన్నారు.చేనులకు రోడ్లు వేసే సమయంలో ఇరుకుగా ఉన్న మార్గం ఉన్న చోట రైతులు సైతం స్థలం ఇవ్వడానికి ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో అధికారులు .మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి నాయకులు అశోక్ రెడ్డి. రాకేష్ రెడ్డి రమేష్ రెడ్డి. ప్రతాప్ యాదవ్ లక్ష్మన్న అశోక్ లింగారెడ్డి గంగాధర్ సన్నీ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

---

విక్రయానికి సిద్ధంగా ఉన్న

## నాటుసార పట్టివేత

**మందమర్రి, జూన్ 7, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ఏరియాలో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన ఆరు లీటర్ల నాటుసారా ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ఏరియాలో గుడుంబా అమ్ముతున్నారని పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు పట్టణ ఎస్సై రాజశేఖర్, ఎఎస్ఐ మల్లేష్ తన సిబ్బందితో కలిసి బానోత్ కమల భర్త సాయి కుమార్ అను మహిళ ఇంటి పరిసరాలలో ఆకస్మికంగా సోదా చేయగా అందాద 6 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా లభ్యం కాగా, పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకుని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



---



## పథకాలు ప్రజల కోసమా..? కాంగ్రెస్ కార్యకర్తల కోసమా?



**- ప్రజాస్వామ్యం నామమాత్రం**
**- కార్యాచరణ కార్యకర్తల జేబుల్లోకి- ఆశతో ఎదురుచూసే పేదలకు నిరాశే మిగిలింది - సంపద పంపకంలో సామాజిక న్యాయం లేకపోవడం ప్రజలను గాయపరుస్తోంది**

(రాజకీయ ప్రలోభాల కోసం పథకాలను వాడుకోవడం కాదు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే సంకల్పంతో పనిచేయాలి. "ప్రజల ఆశలపై రాజకీయుల దండుగా పథకాలు... దీన్ని వెంటనే మారుతున్న ప్రభుత్వం సరి చేయాలి! "ప్రజా స్వామ్యంలో ప్రజలే ముఖ్యులు పార్టీ కార్యకర్తలు కాదు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇది గట్టిగా గుర్తించాలి. లేదంటే అదే ప్రజలు రేపటి ఎన్నికల్లో గుణపాఠం చెబుతారు.)

2 లో

---

గాలి మాటలతో

## గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్

**- ఎలక్షన్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని రేవంత్ సర్కార్**
**- ఎలక్షన్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి- ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**




2 లో

# రైతుల భూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- కొనసాగుతున్న అటవీశాఖ దాడులు - పట్టించుకోని ఎంఎల్ఏ వినోద్ - బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి ఫైర్**



**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతులపై అటవీశాఖ దాడులు పెరిగాయని, వారి భూములను ప్రభుత్వం లాక్కుంటున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, న్యాయవాది కొయ్యల ఏమాజి విమర్శించారు. శనివారం నెన్నెల మండలంలోని ఖర్జీ,జంగాలపేట, దమ్మిరెడ్డిపేట, కొత్తగూడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏమాజి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతుల భూములను లక్ష్యంగా చేసుకొని ఆక్రమించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదాని అన్నారు. ప్రజల ఓట్లతో ఎంఎల్ఏ అయిన గడ్డం వినోద్ రైతుల గోడు పట్టించుకోవడం లేదన్నారు. ఆయన హైదరాబాద్ లో ఏసి లకే పరిమితం అయ్యాడని విమర్శించారు. రైతులు అరవై ఏళ్లుగా సాగు చేస్తున్న భూములను అటవీశాఖ అధికారులు దాడులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట మంత్రి సీతక్క ఇటీవల నిర్వహించిన సమావేశంలో అటవీశాఖ అధికారులు రైతుల జోలికి పోవద్దని హెచ్చరించినా వారి బుద్ధి మారడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మండల అధ్యక్షులు శేఖర్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్, రైతులు మొండయ్య గౌడ్, సతీష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్నీ గ్రామంలో శితిలావస్తలో ఉన్న పాఠశాల భవనం

# కూలి విద్యార్థులకు గాయాలు

**-పరామర్శించిన ఎస్ జె డబ్ల్యు హెచ్ ఆర్ సి ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి**

**కుబీర్,జూన్ 07,సూర్య మేజర్ న్యూస్**

బడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుబీర్ మండలం



అంతర్నీ గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను పిలిపించి ఒక ఫోటో దిగి, పుస్తకంలో అక్కడే పెట్టేసి వెళ్లిపోవడంతో, అక్కడే ఉన్న విద్యార్థులు శిథిలవస్థలో ఉన్న పాఠశాల భవనం వద్దకు వెళ్లి ఆడుకోవడంలో నిమగ్నం కాగా భవనం స్లాబ్ ఒకే సారి కూలడంతో నలుగురు విద్యార్థులకు గాయాలు కాగా,ఒక విద్యార్థికి తీవ్రమైన గాయాలు కావడం జరిగింది.ప్రస్తుతం ఆ విద్యార్థి భైంసా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్సలో భాగంగా ఎడమ కాలులో మూడు చోట్ల ఎముకలు విరిగి బయటకు రావడం జరిగింది. సంఘటన జరిగిన 20 గంటలకు మండల విద్యాధికారి విద్యార్థి వద్దకు వచ్చి పరామర్శించి వెళ్లడం జరిగింది. ఇప్పటి వరకు జిల్లా విద్యాధికారి రాకపోవడం, సంఘటనపై విచారణ జరుపకపోవడం విచారకరమని, నూతన పాఠశాల ప్రారంభ దశలోనే ఇటువంటి సంఘటనలు ఎదురైతే విద్యార్థులను తల్లిదండ్రులు ఏ విధంగా ప్రభుత్వ పాఠశాలలకు పంపుతారని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి అన్నారు.అలాగే ఇట్టి విద్యార్థికి పూర్తిస్థాయిలో ఆరోగ్యం కుదుటపడే వరకు ప్రభుత్వం పట్టించుకోని,ఆర్థిక సహాయాన్ని అందించాలని తెలియజేశారు. అంతేకాకుండా జిల్లా విద్యాధికారి జిల్లా స్థాయిలో, క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామానికి వెళ్లి పాఠశాల భవనాలు ఏ విధంగా ఉన్నాయో గమనించి, విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, మరో మారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అలికే దత్తాత్రి,అంతర్నీ ఐలేశ్వర్, తల్లిదండ్రులు సుజాత రాజేశ్వర్, పలువురు ఉన్నారు.



## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**మందమర్రి, జూన్ 7, సూర్య మేజర్ న్యూస్.**

ఈద్ ఉల్ - అధా (బక్రీద్) నేపథ్యంలో దైవ ప్రవక్త ఇబ్రహీం, అలైహిముస్సలాంల మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ మందమర్రి పట్టణంలో పండుగ వేడుకను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం పట్టణంలోని అస్రా మజీద్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు, అరఫా పాటించి, పేదలకు దాన ధర్మాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు



మాట్లాడుతూ త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని,శాంతి,కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ధనిక,పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో చేసుకుంటారని గుర్తు చేశారు. జీవితం సార్థకం కావాలంటే పుణ్య కార్యాలు ఆచరించి, అల్లా ఆదేశాలను తూ.చా.తప్పక పాటించాలన్నారు. ఏ సంతోష కార్యమైన సమాజంతో పంచుకోవాలని కేవలం మన గురించి మాత్రమే కాకుండా సంఘం గురించి సమాజం గురించి ఆలోచించాలని, మంచి కోసం మానవ సంక్షేమం కోసం ధర్మం కోసం ధర్మ సంస్థాపన కోసం ఎంతో కొంత త్యాగం చేయాలన్న సందేశం ఈ పండగ సందేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని మజీద్ కమిటీ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

## సదుపాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 7,సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన దివ్యాంగులకు సదుపాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలు తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సదుపాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 22 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 6 బ్యాటరీ వీల్ చైర్స్, 9 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 2 హైబ్రిడ్ వీల్ చైర్లు, 11 ల్యాప్ టాప్స్, 5 యాప్స్, 1 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 3 ట్రై సైకిల్లు, 5 స్మార్ట్ చైన్స్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్ లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎస్ టి పి పి లో ఎస్టి లైజన్ అధికారుల పర్యటన

**జైపూర్ జూన్ 7 సూర్య మేజర్ న్యూస్**




జైపూర్ మండల కేంద్రంలోని ఎస్ టి పి పి లో ఎస్ లైజన్ అధికారుల బృందం పర్యటించారు. శనివారం ప్లాంట్ యాజమాన్యం వారికి పూల మొక్కతో ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ప్లాంట్ లోని పరిపాలన భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టి చీఫ్ లైజన్ అధికారి( జి ఎం ఇల్లందు) వి. కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ పర్యటన నిర్వహిస్తామని చెప్పారు.రిక్రూట్మెంట్ తోపాటు ప్రమోషన్ పాలసీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ (ఆర్ ఓ ఆర్) ని అమలు చేయాలని ప్లాంట్ ఉన్నత అధికారులను ఆదేశించారు. అనంతరం ప్లాంట్ లోని ఎస్టీ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రోస్టర్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఈడి చెన్నకేశవల చిరంజీవి, జి.ఎం.(ఈ అండ్ ఎం) కె శ్రీనివాసులు ప్లాంట్ అధికారులు, ఉద్యోగులు, ఎస్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాటేగాం ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం

**భైంసా రూరల్,జూన్ 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ



కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను కరపత్రాల రూపంలో ఆవిష్కరించారు.అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వి రమణరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధనతో పాటు,రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## బిజెపి మండల స్థాయి నూతన కమిటీ నియామకం

**జైపూర్ జూన్ 7 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల కేంద్రంలోని సాగర్ రావు కాంప్లెక్స్ లో బిజెపి మండల స్థాయి నూతన కమిటీ నియామాకాల సమావేశం నిర్వహించారు. శనివారం ఈ సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు దూట రాజకుమార్ అధ్యక్షతన నిర్వహించగా... జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నూతన కమిటీని పార్టీ కార్యకర్తలందరి సమక్షంలో చేపట్టినట్లు తెలిపారు. నూతన కమిటీలో ఎన్నికైన సభ్యులందరూ మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కమిటీలు నూతనంగా ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.కమిటీ సభ్యులందరూ క్రమశిక్షణతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామస్థాయిలో ఇంటింటికి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి, స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల బూత్ కమిటీ సభ్యులు, మండల పరిధిలోని బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# టైగర్ జోన్ ప్రతిపాదనను విరమించుకోవాలి - సిపిఎం



**కాగజ్ నగర్, జూన్ 7, సూర్య మేజర్ న్యూస్:** టైగర్ జోన్ పేరుతో గ్రామాలను, సాగు భూములను ఖాళీ చేయించే కుట్రలను జిల్లా ప్రజలు తిప్పికొట్టాలి. బండారు రవికుమార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెవెన్యూ గ్రామాలను, భూములను ఫారెస్ట్ భూములుగా మార్చాలని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను జిల్లా ప్రజానికం, రైతాంగం ఐక్యమై తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పిలుపునిచ్చారు.
సిపిఎం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ దుర్గం దినకర్ అధ్యక్షతన కాగజ్ నగర్ పట్టణంలోని కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ కాగజ్ నగర్ ప్రాంతాన్ని టైగర్ జోనుగా ప్రకటించడం అన్యాయమని అన్నారు. దీనిలో భాగంగానే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకాలను, రోడ్లు, మంచినీటి బోర్లు, త్రీఫేస్ కరెంటు, అంగన్వాడి బిల్డింగ్ లను, స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణాలను మొదలుకొని జిల్లా సాగునీటి ప్రాజెక్టులైన కుమురం భీం, జగన్నాథ్ పూర్ ప్రాజెక్ట్ వరకు నిధుల కేటాయింపు నిలిపివేశారని ఆరోపించారు. పట్టాలు ఉన్న భూముల్లో కూడా వ్యవసాయం చేయకుండా అడ్డుకోవడం రోజురోజుకి పెరుగుతుందని, 1950 కి ముందు మ్యాప్ ప్రకారం అటవీ ఉందని, శాటిలైట్ మ్యాప్ లు ఉన్నాయని భూములు ఖాళీ చేయించడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. గ్రామాలలోని గిరిజన, గిరిజనేతర ప్రజలను ఖాళీ చేయించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. కేంద్రం చేస్తున్న ఈ ప్రయత్నం పట్ల కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వెతక వైఖరి అవలంబించకుండా పోరాటానికి ముందుకు రావాలని సూచించారు. పాత టైగర్ జోన్ ని కొత్త ప్రాంతాలకు విస్తరింపజేస్తూ కాగజ్ నగర్ టైగర్ జోన్ నీ ప్రకటించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న అటవీ భూములను, ఖనిజ సంపధను బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ లోని ఆదివాసీలు పుల్లతో సావాసం చేసిన వారేనని, కానీ నేడు పులుల పేరు చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వ్యవసాయం చేయనీయకుండా, సొంత ఇల్లు కట్టుకోకుండా అడ్డుకోవడం సరికాదని దీనికి వ్యతిరేకంగా ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గొడిసెల కార్తిక్, మాల శ్రీ, టికానంద్, సాయి క్రిష్ణ, జె.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతుల కొరకు పోరాటానికి సిద్ధం - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**కాగజ్నగర్, జూన్ 7, సూర్య మేజర్ న్యూస్:** ఆదిమ గిరిజనులు ఖాస్తులో ఉన్న,హక్కు పత్రాలు,పట్టా భూములు కలిగి ఉన్న రైతులను అటవీ అధికారులు వేధించడాన్ని వ్యతిరేకిస్తూ, ఆదిమ గిరిజన భూ రక్షణ పోరాట కమిటీ, రాంజీ గోండ్ సేవాసమితి, గోండ్వాన పంచాయితీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట జరుగుతున్న రిలే నిరాహార ధీక్షలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొని వారి పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల ప్రాణాల కంటే.. పులుల సంరక్షణే ముఖ్యమా? పులుల పేరుతో ఆదివాసుల హక్కులను కాలరాస్తున్న రేవంత్ సర్కార్ 4 వేల పులులు ముఖ్యమా? 4 కోట్ల అడవి ఆధారంతో బతికే ప్రజలు ముఖ్యమా? ఐటిడిఎ కంటే ఎన్టిసిఎ కు అధిక ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్. జీ.వో నెం. 49 లో అన్నీ అబద్దాలే రాసారంటూ ఆరోపణ.



జీవో నెం. 49 లో పులుల గురించి తప్ప,ఆదివాసుల బతుకుల గూర్చి ఒక్క మాట కూడా రాయలేదని స్పష్టం. ఒక్కొక్క పులికి 100 చదరపు కిలోమీటర్ల స్థలాన్ని కేటాయించడానికి సిద్దపడ్డ ప్రభుత్వం. ప్రజలు బతకడానికి 2,3 ఎకరాలు ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలన్నారు. జీవో లో డిఎఫ్ఓ 339 గ్రామాల్లో ఊరూరా తిరిగి ప్రజాభిప్రాయం సేకరించామని తెలిపారని, నిజమేనా అని ప్రజలను అడిగారు. జీవోలో అబద్దాలు ఎలా రాస్తారని ప్రశ్నించారు. స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు,ఉద్యమకారుల అభిప్రాయాలు కూడా ఎందుకు సేకరించలేదని ప్రశ్నించారు. టైగర్ జోన్ ఏర్పాటైతే ఉద్యోగాలు వస్తాయని,అభివృద్ధి జరుగుతుందని మోసం చేసి సంతకాలు సేకరించారని ఆరోపించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో రెండు గ్రామాలు తొలగించి పునరావాసం కల్పించడానికి పదేళ్లు పట్టిందన్నారు. అటవీ హక్కుల చట్టం ఉల్లంఘించి ప్రజల అభిప్రాయం లేకుండానే భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ సభలు నిర్వహించకుండానే, ప్రజల సంతకాలు లేకుండానే అటవీ హక్కుల చట్టం ఉల్లంఘించి, భూములు ఆక్రమిస్తున్నారని మండిపాటు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటిడిఏ కు ఎన్ని నిధులు కేటాయించారో తెలుపాలని డిమాండ్ గతంలో కెసిఆర్ ఐటిడిఎ, గిరిజన సబ్ ప్లాన్ కింద వందల కోట్లు నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏనాడు గిరిజనులను ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. ఆదివాసుల భూములకు పట్టాలిచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సబ్ ప్లాన్ నిధులు, ఎన్ని కోట్లు మంజూరు చేశారో వివరాలు వెల్లడించాలని డిమాండ్ ఇంద్రవెల్లి డిక్లరేషన్ లో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో ప్రజలకు చెప్పాలని నిలదీత. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు,వంతెనలు నిర్మించి అభివృద్ధి చేయడానికి ఎన్ని కోట్లు విడుదల చేశారో వివరాలు చెప్పాలని డిమాండ్. అడవిని వేల ఏళ్ల నుండి కాపాడుతున్నది ఆదివాసులేనన్నారు. ఆదివాసులు లేనిదే అటవీ సంపద,వణ్యప్రాణులు ఉండేవి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రధాని మోడీ తాతముత్తాతలు పుట్టకముందు నుండే ఆదివాసులు అడవుల్లో నివసిస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆదివాసులకు ఏం చేశారో చెప్పాలన్నారు? జీ వో నెం. 3 తొలగిస్తే రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ,ఆదివాసులకు న్యాయం చేయడానికి ఏం చేస్తున్నారని నిలదీశారు. ఆదివాసి గూడాలల్లో మహిళలు చిన్న పిల్లలను ఎత్తుకొని ధర్నాలు చేస్తుంటే, ఇంచార్జి మంత్రి సీతక్క,అటవీశాఖ శాఖ మంత్రి సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 లో ఆదివాసులకు ప్రత్యేక హక్కులు పొందుపరిస్తే ...రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతుందన్నారు. వెంటనే తిరిగి ఆదివాసుల భూములకు రీ సర్వే జరిపించాలని డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలిలో రాత్రికి రాత్రే నెమళ్లు,లేల్లను చంపి వంద ఎకరాల్లో చెట్లను నరికి అడవిని ధ్వంసం చేస్తే అటవీ అధికారులు ఎవరి మీద ఎన్ని కేసులు పెట్టారో చెప్పాలన్నారు... సుప్రీం కోర్టు చెప్పేవరకు ప్రభుత్వం, అటవీ అధికారులు అడవిని పట్టించుకోలేదన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం ఖాస్తులో ఉన్న వారిని అడ్డుకోవద్దన్నారు. ఆదివాసులకు ఆటంకం కలిగితే కేసిఆర్ ,కెటిఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్దపడుతామని హెచ్చరించారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**సోన్, జూన్ 7 సూర్య మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కూచంపల్లి గ్రామానికి చెందిన మృతుడు ఇందూరి మని చందర్ (21) అనే వ్యక్తి శుక్రవారం తన తోటలోకి పసుపు కు నీళ్లు పారించడానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి అన్నం తిని మళ్లీ తోటలోనికి వెళ్లి, సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో మృతుని తండ్రి తోటలోకి వెళ్లి తన కొడుకు గురించి చుట్టుపక్కల వెతికి, తర్వాత వారి తోట బావి వద్ద మృతుడి చెప్పులు కనిపించగా అనుమానంతో అట్టి బావి నీటిలో వెతకగా మృతుడు చనిపోయి కనిపించినాడని, మృతుడు ప్రమాదవశాత్తు నీటి బావిలో పడి లేదా ఏ ఇతర కారణాల వలన అట్టి బావినీటిలో పడి మరణించినాడని మృతుని తండ్రి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో
# భారీ అవకతకవలు - ఎమ్మెల్యే


**కాగజ్నగర్, జూన్ 7, సూర్య మేజర్ న్యూస్:**
హైదరాబాద్లోని భా.జ.పా. రాష్ట్ర కార్యాలయంలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధులు తూళ్ళ వీరేందర్ గౌడ్, కట్టా సుధాకర్ తో కలిసి శనివారం



పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను మాత్రమే గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని తద్వారా నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎండి , జిల్లాల్లో ఉన్న హౌసింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వర్షా కాలం ప్రారంభంలో ఆయుటి పూనంగా ఇండ్లు కేటాయించడంతో ఇసుక అందుబాటులో లేక ఇబ్బందులు పడతారని, అలాగే సిమెంట్ బస్తాలు పెట్టడానికి కూడా స్థలం ఉండదని అన్నారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందేందుకే ఇండ్ల కేటాయింపు చేసినట్టు తెలుస్తుందని, వెంటనే ఈ కేటాయింపులను రద్దు చేసి నిజమైన అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా నూతన ఆలయంలో పోచమ్మ తల్లి
# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**రామకృష్ణాపూర్, జూన్ 07, సూర్య మేజర్ న్యూస్:**
మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ రిస్క్ స్టేషన్ ముందు గల సుభాష్ నగర్ లో నూతన పోచమ్మ విగ్రహ ప్రతిష్టప కార్యక్రమం పూజారులు అంబ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం హెూమం నిర్వహించి మహా అన్న ప్రసాదం నిర్వహించారు, గత మూడు రోజుల నుండి నూతన పోచమ్మ



తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుంది, రేపు ఉదయం 9 గంటలకు బోనాలతో భక్తులు వచ్చి పోచమ్మ అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది. ప్రత్యేక ఆహ్వానితులుగా మందమర్రి ఏరియా జిఎం జి దేవేందర్ దంపతులు, ఎస్ ఓ టు జి ఎం కావ్య



విజయేంద్ర ప్రసాద్ దంపతులు పాల్గొంటారు, ఈ కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు రామదుగు లక్ష్మణ్, కంబగోని సుదర్శన్ గౌడ్, పెరుక సంపత్, నల్ల వెంకటేశ్వర్లు,పెరుక నరహరి, నక్క వెంకటస్వామి, అల్క పున్నం, మామిడి గోపి, మాంతు రవి, అన్నం శ్రీనివాస్, సాతూరి కుమార్, గుమాస్ మల్లేష్,మిట్ట సత్యనారాయణ, ముస్కుల కుమార్, సుజిత్, క్రాంతి,నరెండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలిచేందుకే ఇందిరమ్మ ఇళ్ల నాటకం: ఎమ్మెల్యే

**కాగజ్నగర్ , జూన్ 7 , మేజర్ న్యూస్:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందే ఉద్దేశంతోనే ఈ సమయంలో ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తీసుకువచ్చారు. వానలు మొదలైన వేళ, ఇసుక దొరకని సమయంలో 45 రోజుల్లో నిర్మాణం మొదలు పెట్టకపోతే మంజూరు పత్రం రద్దు చేస్తామని నిబంధన పెట్టి లబ్ధిదారుల మెడపై కత్తి పెట్టి బెదిరిస్తోంది కాంగ్రెస్ సర్కారు అని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు.



# ఎస్ఆర్పి 3 గని లో ఫాటల్ ఫ్రీ జూన్ -2025

## - ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్




**శ్రీరాంపూర్, జూన్ 07, సూర్య మేజర్ న్యూస్:** భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్ఆర్పి 3 గని లో 'ఫాటల్ ఫ్రీ జూన్ -2025' లో పాల్గొన్న శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ గనిలో ప్రమాదాలు జరిగి కార్మికుల మరణాలు జరుగుతున్న నేపథ్యంలో గత మూడు సంవత్సరాలుగా ప్రతి ఏటా జూన్ మాసం లో 'ఫాటల్ ఫ్రీ జూన్' పేరుతో ఉద్యోగుల్లో రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం



మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో సింగరేణి సంస్థలో ఎదో ఒక చోట జరుగుతుందని తెలియజేసారు. ఉద్యోగుల రక్షణ సంస్థ బాధ్యత అని ఉద్యోగులు రక్షణతో పని చేయాలని ఉద్యోగుల రక్షణ పై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని రక్షణ అనేది వారి ఇంటి నుండి ప్రారంభం కావాలని సూచించారు. ఉద్యోగులు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ఆర్పి 1, 3 గ్రూప్ గనుల ఏజెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, గని మేనేజర్ వెంకట్రావు, గ్రూప్ ఇంజనీర్ సాంబశివరావు, గని రక్షణాధికారి మహేందర్, గని సంక్షేమాధికారి ఎస్. సాధన్, ఏఐటియుసి పిట్ కార్యదర్శి మురళి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల వద్ద ఎస్పీ పర్యవేక్షణ

**కాగజ్నగర్, జూన్ 7, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ జిల్లాలోని పలు



మసీదుల వద్ద పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్, పలు అంశాల గురించి పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, కాగజ్నగర్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, కాగజ్నగర్ రూరల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సైలు ఉన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన

## బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ. జూన్ 7 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని ముస్లిం సోదరులకు బక్రీద్ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ మాట్లాడారు. బక్రీద్ అనగానే భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ ప్రతీక అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. గజేందర్ తోపాటు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులను కలిసిన

# కాల్వ ఆలయ పాలకవర్గం

**నిర్మల్ జూన్ 7, సూర్య మేజర్ న్యూస్:** దిలావర్ పూర్ మండలం కాల్వ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పాలకవర్గం శనివారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావును జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా



శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. చైర్మన్ మహేందర్, ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి శనివారం భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో వస్తారని వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని నూతన పాలకవర్గానికి సూచించారు.

# జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల కూల్చివేతకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 7, సూర్య మేజర్ న్యూస్:** జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల కూల్చివేతకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కుభీర్ మండలంలోని అంతర్ని గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం కూలిన ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. కూల్చివేతకు అనుమతులు తీసుకున్నప్పటికీ, ఇటీవలి వర్షాల కారణంగా ఆలస్యమైందని వెల్లడించారు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారని, వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని, ప్రమాదం లేకుండా క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల శిథిల భవనాల కూల్చివేతకు రోడ్లు, భవనాల శాఖ నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తీసుకొని తక్షణమే కూల్చివేత ప్రక్రియ చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భద్రతాయుత వాతావరణంలో చదివేలా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జూన్ 7 సూర్య మేజర్ న్యూస్:** బక్రీద్ పండగ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండలంలోని ముస్లింలతో పాటు వాంకిడిలో ముస్లిం సోదరులకు అలైబలైజేసి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల నాయకులు తదితరులు ఉన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## సీఎం సహాయనిధితో పేద ప్రజలకు ఉపశమనం

## - రావి శ్రీనివాస్

**కాగజ్నగర్, జూన్ 7, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం వేంపల్లి గ్రామానికి చెందిన లెండుగురే మల్లుమెర, కాగజ్ నగర్ పట్టణ వాసి జూపాక హరీష్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సుమారు




1,12,500/- రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి రావి శ్రీనివాస్ లబ్ధిదారులకు శనివారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆస్పత్రుల పాలైన నిరుపేదల కోసం సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. నిరుపేదలు ప్రతి ఒక్కరు సీఎం సహాయనిధి పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# రోస్టర్ ప్రకారమే పదోన్నతుల కల్పన

**శ్రీరాంపూర్ జూన్ 07 సూర్య మేజర్ న్యూస్:** ఎస్టీ రోస్టర్ రిజిస్టర్ వేరిఫికేషన్ కార్పోరేట్ కమిటీ సభ్యులు శనివారం శ్రీరాంపూర్ ఏరియాలో పర్యటించారు. జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీరాంపూర్ ఏరియాలో అన్ని పదోన్నతులు రోస్టర్ ప్రకారమే జరగుతున్నాయని తెలియజేసారు. శ్రీరాంపూర్ ఏరియా సింగరేణిలో పని చేస్తున్న ఎస్టీ ఉద్యోగుల రోస్టర్ రిజిస్టర్లను ఎస్టీ చీఫ్



లైసెన్ అధికారి వి. క్రిష్ణయ్య జనరల్ మేనేజర్ ఇల్లందు, రోస్టర్ కమిటీ సభ్యులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎస్టీ ఉద్యోగాల ఖాళీల భర్తీ, పదోన్నతులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి రోస్టర్ రిజిస్టర్ లో కొన్ని పాయింట్స్ కి సంబంధించిన సలహాలు సూచనలు చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని ఎస్టీ బ్యాక్ లాగ్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ డీజీఎం పర్సనల్ పి. అరవింద రావు, కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ ఎ. భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరి బి. నాగేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. పంతుల, శ్రీరాంపూర్ ఏరియా ఎస్టీ లైసెన్ అధికారి ఆర్. గుండె రావు, ఏరియా ప్రెసిడెంట్ బి. మోహన్, ఏరియా సెక్రెటరీ బి. రాజు నాయక్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ హుస్సేన్ నాయక్, ఎ. గణేష్, డివైపిఎం ఎస్.వి రాజేశ్వర రావు, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.